Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

11వ వార్షికోత్సవం 2016 - 2026 మీ ఆదరణ... మా ప్రేరణ... ధన్యవాదాలు!

సంపుటి : 200
సంచిక : 300
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

గురువారం, జులై 09, 2026

## లారీ ని డీకొట్టిన స్కూల్ బస్సు విద్యార్థులకు గాయాలు





**టిమీడియ,జూన్8,కురవి:** మహబూబాబాద్ జిల్లా కొరవి మండలం బుధవారం ఉదయంనల్లెల్ల స్టేజి సమీపంలో ప్రైవేటు స్కూల్ వ్యాన్ లారీని ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులకు గాయాలు కావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.స్థానికుల బాధితుల కథనం ప్రకారం .. మండల కేంద్రానికి చెందిన నాగార్జున విద్యాలయానికి చెందిన ఏపీ 36 టిపి 8463 మినీ బస్సులో లింగ్యా తండా నుండి సుమారు 40 మంది విద్యార్థులతో బయలుదేరి నల్లెల స్టేజి వద్దకు రాగానే కొరవి నుండి ఖమ్మం వెళ్తున్న లారీని అతివేగంగా ఢీ కొట్టింది దీనితో బస్సులో ఉన్న విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సీరోల్ ఎస్సై సంతోష్, కొరివి ఎస్ఐ సతీష్ సంఘటన స్థలానికి వెంటనే చేరుకున్నారు.వారు గాయపడిన విద్యార్థులను చికిత్స 3లో

## స్కూళ్లల్లో వసూళ్ల దందా..

**ఖమ్మం రూరల్ మండలం లోనీ ప్రైవేటు పాఠశాలల ఆగడాలు రోజు రోజుకు మితిమీరీ పోతున్నాయి చదువును వ్యాపారం గా మార్చి సామాన్య మధ్యతరగతి తల్లిదండ్రుల రక్తాన్ని పిండుతున్నా ప్రైవేటు విద్యాసంస్థలు నిమ్మకు నీరేతుతున్నట్లు చూస్తున్న విద్యాశాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా అన్ని పాఠశాల లో పుస్తకాలు విక్రవిస్తూ లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్న చేతులూ ముడుచుకొని కూర్చోవటం పై విద్యా శాఖ అధికారుల పై అనుమానాలు వ్యక్తంమవుతున్నాయి**

**అడ్డగోలు ఫీజులు,**


**అంతుచిక్కని పుస్తకాల రెట్లు**

**-స్టాల్స్ స్కూల్ లోనే**

**టి మీడియా , జులై 8,ఖమ్మం రూరల్ :**
**అడ్డగోలు రెట్లతో పుస్తకాలు విక్రయాలు,**
ప్రభుత్వం నిబంధనల ప్రకారం ప్రవేట్ పాఠశాలల్లో ఎటువంటి లావాదేవీలు పుస్తకాలు విక్రయాలు జరగకూడదు కాని ప్రవేట్ పాఠశాలలు ఏకంగా బుక్స్ స్టాల్స్ స్కూల్ లోనే ఓపెన్సేస్తున్న దృశ్యాలు ఖమ్మం రూరల్ మండలం ప్రైవేట్ పాఠశాల లో కళ్లకుకొట్టొచ్చినట్లూగా కనిపిస్తున్నాయి, కనీసం రెండో తరగతి చదివే విద్యార్థులకు బుక్స్ ఫీజు 5000 నుండి వసూళ్లు చేస్తున్నారంటే పై తరుగుతల దోపిడి ఏ స్థాయి లో ఉందో అర్థం చేసుకోవచ్చు బయట మార్కెట్ లో తక్కువ ధరలకు దొరికే పుస్తకాల నీ తెచ్చి వారే ప్రత్యేకం తయ్యారు చేసినట్లుగా తల్లిదండ్రుల నెత్తిపై బారి భారాన్ని మోపుతున్నారు.

కొన్ని పాఠశాలలు స్కూల్ మరమ్మతులు చేస్తూ పై కట్టడాలు కోనసాగిస్తున్నే విద్యని బోధిస్తున్నారు. అంటే విద్యా శాఖ అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది అన్న అనుమానాలు వ్యక్తంమవుతున్నాయి.

విద్యా శాఖ అధికారుల తనిఖీలు ఎక్కడ ఈ అక్రమల పై విద్యా సంఘాలు విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు ఆరోపించిన . అధికారుల్లో చలనం కరువైంది ఎక్కడ కంప్లైట్ వస్తే అక్కడ తూతూ మంత్రంగా ధనికులు చేస్తూ చేతులుదులుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.



అధికారుల మౌనం వెనుక ప్రవేట్ విద్యాసంస్థల యాజమాన్యంతో ఉన్నా అంతర్గత ఒప్పందాలు కారణమా అనే అనుమానాలు వ్యక్తంమవుతున్నాయి.

నిర్లక్ష్యం వస్తున్న విద్యాశాఖ అధికారుల పై నిబంధనలు ఉల్లంఘించిన ప్రైవేటు విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలీ.!!

నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల ఆగడాలని కట్టడి చెయ్యకపోతే సామాన్య ప్రజల పిల్లలకు విద్య దురమైవే ప్రమాదం ఉంది అని అధిక ఫీజులు అంతుచిక్కని పుస్తకాల రెట్లు పెంచిన ప్రైవేటు విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలని ఖమ్మం రూరల్ మండలం ప్రజలు కోరుకుంటున్నారు.

**--ఉచిత రవాణా, భోజనం, -మంచినీటి ఏర్పాట్లులి**

**-మండల స్థాయిలో బాధ్యులు,**

**బూత్ స్థాయిలో ఇన్‌చార్జ్‌లు**

**-డిప్యూటీ సీఎం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ**



## 2లక్షల మందితో రైతు ఆశీర్వాద సభ

**టీ మీడియాతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక ఇంటర్వ్యూ**

**2 లక్షల మందితో రైతు ఆశీర్వాద సభ**
**టీ మీడియా, జూలై 8, ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం**
ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో ఈ నెల 10న నిర్వహించనున్న రైతు ప్రజా ఆశీర్వాద సభకు సుమారు రెండు లక్షల మంది హాజరవుతారని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ మేరకు ఆయన లిటీ మీడియా (తెలుగు డిజిటల్)లికు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే ఈ సభను జగన్నాథపురంలోనే నిర్వహించాలని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సమష్టిగా నిర్ణయించాయని ఆయన పేర్కొన్నారు.

**ప్రశ్న: సీఎం సభ మళ్లీ జగన్నాథపురంలోనే ఎందుకు?**

జవాబు: కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహిస్తున్నాం. ఖమ్మం జిల్లాలో ఈ సభను జగన్నాథపురంలో నిర్వహించాలని జిల్లా మంత్రులు, జిల్లా కాంగ్రెస్ నాయకత్వం సమష్టిగా నిర్ణయించింది. గతంలో ఈ నెల 30న జరగాల్సిన సభ వాయిదా పడటంతో మళ్లీ అదే వేదికను ఖరారు చేశాం.



**ప్రశ్న: సభకు ఎంత మంది హాజరవుతారని అంచనా?**

జవాబు: సుమారు రెండు లక్షల మంది హాజరవుతారు. సభకు వచ్చే ప్రజల కోసం ఉచిత రవాణా, భోజనం, మంచినీటి ఏర్పాట్లు చేశాం. ప్రజలు సురక్షితంగా సభకు చేరుకుని, కార్యక్రమం అనంతరం క్షేమంగా తమ ఇళ్లకు చేరుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి నాయకుడిని బాధ్యుడిగా నియమించాం. ప్రతి బూత్‌కు ఒక ఇన్‌చార్జ్, ప్రతి వాహనానికి ఒక ఇన్‌చార్జ్‌ను కూడా నియమించాం.

**ప్రశ్న: సమీకరణ, ఏర్పాట్లపై సమీక్షలు జరుగుతున్నాయా?**

జవాబు: ముందుగా చెప్పినట్లే అందరం సమష్టిగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాం. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు 3లో

## గోద్రేజ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ కీలక భేటీ

**-ఖమ్మం జిల్లాలో**

**300 కోట్ల పెట్టుబడి**



**టీ మీడియా, జులై 8, హైదరాబాద్ బ్యూరో:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎంసీఆర్ హెచ్ ఆర్డీ బోధి పావిలియన్ కలిసిన గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేష్ స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి. గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేసిన రాకేష్ స్వామి. తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ఈ భేటీలో పలు కీలక అంశాలపైన చర్చ.

**ఖమ్మం జిల్లాలో 300 కోట్ల పెట్టుబడి**

ఖమ్మం జిల్లాలో 300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటువుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి . ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ , నర్సరీ, ఆర్ అండ్ డి కేంద్రం , సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమి ని గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థకు కేటాయించిన ప్రభుత్వం. సీడ్ గార్డెన్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరిన సంస్థ. ప్రాసెసింగ్ మిల్ కోసం రాహదారిని విస్తరించాలని ముఖ్యమంత్రిని కోరిన సంస్థ ప్రతినిధులు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని ఆదేశించిన సీఎం.

## అభివృద్ధి,సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

3లో

# కార్మిక నివాస ప్రాంతాల్లో అపరిశుభ్రంగా వాటర్ ట్యాంకులు

**టీ మీడియా,జూలై 8,రుద్రంపూర్:** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని కార్మికుల నివాస ప్రాంతాల్లో వాటర్ ట్యాంకుల నిర్వహణ అధ్వానంగా మారిందని కార్మికులు ఆరోపిస్తున్నారు. సివిల్ విభాగం అధికారులు తగిన పర్యవేక్షణ చేయకపోవడంతో కాంట్రాక్టర్లు నిబంధనలను పాటించడం లేదని వారు అంటున్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల ఇళ్లపై ఉన్న వాటర్ ట్యాంకులు, ప్రజా అవసరాల కోసం ఏర్పాటు చేసిన ట్యాంకులు, సులభ్ కాంప్లెక్స్‌లలోని వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేసేందుకు ప్రతి ఏడాది లక్షల రూపాయలతో కాంట్రాక్టులు కేటాయిస్తోంది. టెండర్ నిబంధనల ప్రకారం ప్రతి నెలా ఒకసారి ట్యాంకులను పూర్తిగా శుభ్రం చేసి సున్నం వేయాల్సి ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో నెలల తరబడి ట్యాంకులను శుభ్రం చేయడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. ట్యాంకులు శుభ్రం చేయకపోవడంతో వాటిలో పాకురు (నాచు) పేరుకుపోయి, ఇళ్లకు సరఫరా అయ్యే నీటిలో కూడా నాచు ముక్కలు, చిన్న చిన్న పురుగులు వస్తున్నాయని కార్మికులు వాపోతున్నారు. దీంతో తాగునీరు, వినియోగ నీరు కలుషితమై అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాజమాన్యం కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిధులు కేటాయిస్తున్నప్పటికీ, పనులు పూర్తిస్థాయిలో జరగడంలేదని, ప్రజా ఆరోగ్యం దెబ్బతినేలా వ్యవహరిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుని అవసరమైతే బ్లాక్‌లిస్ట్‌లో చేర్చాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా ప్రతి నెలా వాటర్ ట్యాంకులను నిబంధనల ప్రకారం శుభ్రం చేసి కార్మికులకు సురక్షితమైన నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై నమస్తే తెలంగాణ కొత్తగూడెం ఏరియా సివిల్ ఈఈ సుమంత్ ను వివరణ కోరగా మూడు నెలలుగా వర్క్ ఆర్డర్ కూడా వేయలేదని సంబంధిత కాంట్రాక్టర్ ని పిలిచి మందలించామని. రేపు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని అన్నారు. రేపటి నుండి పనులు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించామని తెలిపారు.





## మంత్రి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ జయంతి

**టీ మీడియా, జులై 8, కూసుమంచి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కీర్తిశేషులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతివేడుకలను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్, కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్, పాలేరు గ్రామ సర్పంచ్ బాలాజీ, పోటు లెనిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, ఎండి కలీం, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురాం, తేజావత్ శ్రీనివాస్ నాయక్, తిరుమల రావు, వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, తాళ్లూరి శేఖర్, రామ్ రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.




## ప్రియదర్శినిఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ శిక్షణ ముగింపు

**టీ మీడియా, జులై 8, ఖమ్మం రూరల్** : ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో ఐబీఎం స్కిల్స్‌బిల్డ్--టాస్క్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల అడ్వాన్స్డ్ గ్రాడ్యుయేట్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ శిక్షణా కార్యక్రమం బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు, ప్రిన్సిపాల్ డా.బి.గోపాల్ మాట్లాడుతూ... పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినుల్లో సాంకేతిక, వృత్తిపరమైన నైపుణ్యాల పెంపుదలే లక్ష్యమని తెలిపారు. శిక్షణలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ నైపుణ్యాలు, డిజైన్ థింకింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, సమస్యల పరిష్కార సామర్థ్యాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అనంతరం పాల్గొన్న విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మన్మోహన్ తివారి, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఐటీసీ కార్మికుడు మృతి

**టీ మీడియా,జూలై8,బూర్గంపహాడ్ :** గుండెపోటుతో ఐటీసీ కార్మికుడు మృతి చెందిన సంఘటన బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాకలో బుధవారం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సారపాక ముత్యాలమ్మపేటకు చెందిన వరికూటి నరసింహారావు (37) ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారంలో మెకానికల్‌లో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజువారీ విధుల్లో భాగంగా జనరల్ షిఫ్ట్‌నకు వెళ్లిన నర్సింహారావు లంచ్ అవర్‌లో పంచ్ కొట్టి బయటకు వచ్చాడు. ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఛాతిలో నొప్పి వస్తుండడంతో సమీపంలోని ఆర్ఎంపీ వద్దకు వెళ్లే ప్రయత్నం చేశాడు. అక్కడ కుప్పకూలి పోవడంతో అక్కడున్న వారు హుటాహుటిన భద్రాచలం ఆస్పత్రికి తరలించగా గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నరసింహారావుకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు నర్సింహారావు మృతదేహంతో ఐటీసీ గేటు వద్ద ఆందోళనకు దిగారు. జనరల్ షిఫ్ట్‌నకు వెళ్లిన తన భర్త మృతికి యాజమాన్యం తగిన పరిహారం చెల్లించి తమ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేశారు. సుమారు రెండు గంటల పాటు ఆందోళన చేయడంతో యూనియన్ నాయకులు అక్కడకు చేరుకుని ఐటీసీ యాజమాన్యంతో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.





## రైతు ఆశీర్వాద సభ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**టీ మీడియా,జూలై8,ఎర్రుపాలెం:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు కాంగ్రెస్ శ్రేణులు చింతకాని మండలంలోని రైతు ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో బుధవారం నాడు చింతకాని మండలంలో పదవ తేదీన జరిగే రైతు ఆశీర్వాద సభకు మండలం నుండి ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ అనుబంధ కార్యకర్తలు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారని కావున మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని రైతులను ఆశీర్వదించాలని కోరారు.



# నూతన వధూవరులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

**టీ మీడియా, జులై 8,ఖమ్మం :** మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సోదరి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్లు బుర్రి ఇందిర, వెంకట్‌కుమార్ దంపతుల కుమార్తె సౌజన్య వివాహం సుమిత్‌కుమార్‌తో బుధవారం రాత్రి ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారి దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి , తాళ్లూరి జీవన్ కుమార్, మోరంపూడి ప్రసాద్ రావు, మాజీ కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, గొడ్డేటి మాధవరావు, అప్పారావు, వాకదాని కోటేశ్వరరావు, కృష్ణ ప్రసాద్ సహ పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయండి

### -ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత



**టీ మీడియా ఖమ్మం రూరల్:**చింతకాని మండలం జగన్నాథపురంలో ఈ నెల 10వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనితపిలుపునిచ్చారు.గత నెల 30వ తేదీన మధిర నియోజకవర్గంలో జరగాల్సిన రైతు ఆశీర్వాద సభ భారీ వర్షాల కారణంగా వాయిదా పడిందని, అదే సభను జూలై 10న జగన్నాథపురంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతున్నారని తెలిపారు.రైతు శ్రేయస్సే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసి రికార్డు సృష్టించిందని పేర్కొన్నారు.అందువల్ల ఎదులాపురం మున్సిపాలిటీ, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు.అలాగే, రైతు సమ్మేళనాన్ని కూడా విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## కారేపల్లిలో ఘనంగా పెద్దమ్మతల్లి బోనాలు

**టీ మీడియా,జూలై08,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా కారేపల్లిలోని పురాతన ప్రసిద్ధి గాంచిన శ్రీ పెద్దమ్మతల్లి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం బోనాల వేడుకలతో అత్యంత వైభవంగా కొనసాగాయి.గ్రామంలోని వివిధ వీధుల నుంచి మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో తలపై బోనాలు ఎత్తుకొని డీజే మేళాలు,డప్పు వాయిద్యాల నడుమ భారీ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించారు.గ్రామమంతా భక్తి పారవశ్యంతో నిండిపోగా,మహిళలు కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం శ్రీ పెద్దమ్మతల్లిని ప్రార్థించి మొక్కులు చెల్లించారు.చిన్నారులు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలు,పూలతో సుందరంగా అలంకరించగా భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేసి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ పెద్దమ్మతల్లి ఆశీస్సులు పొందారు.





## ఈరీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు

**టీ మీడియా,జులై08,సింగరేణి(కారేపల్లి):** సీనియర్ జర్నలిస్టు అజ్మీర వీరన్న మాతృమూర్తి స్వర్గీయ అజ్మీర ఈరీ సంస్మరణ కార్యక్రమం బుధవారం ఖమ్మం జిల్లా సింగరేణి మండలం భీక్యాతండాలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్,మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరై ఈరీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మృతురాలి కుమారులైన సీనియర్ జర్నలిస్టు అజ్మీర వీరన్న,ఏఐటీయూసీ నాయకులు అజ్మీర బిచ్చానాయక్,అజ్మీర సురేష్‌లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈరీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ,కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం,కే.నరేంద్ర,శోభన్ నాయక్,కాంగ్రెస్ నాయకులు తోటకూరి రాంబాబు,పగడాల మంజుల,బానోత్ రాంమూర్తి,నర్సింగ్ శ్రీనివాసరావు,సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్,బీఆర్ఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు,హన్మకొండ రమేష్,బత్తుల శ్రీనివాస్,జాల సాంబ,బోళ్ల రమేష్,ఆదెర్ల రాములు,ఎండీ హనీఫ్,వాచ్యా,చాంది తదితర ప్రజాప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వైద్య సిబ్బందికి బీపీ, షుగర్ పరీక్షల యంత్రాల అందజేత

**ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం: సర్పంచ్ కోరం కోటమ్మ**

**టీ మీడియా,జూలై08,సింగరేణి(కారేపల్లి):** ఖమ్మం జిల్లా సింగరేణి మండలం బాజుమల్లాయిగూడెం గ్రామపంచాయతీలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ కోరం కోటమ్మ పంచాయతీ నిధులతో బీపీ,షుగర్ పరీక్షల యంత్రాలను కొనుగోలు చేసి బుధవారం వైద్య సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోరం కోటమ్మ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రాథమిక వైద్య పరీక్షలు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ పరికరాలను అందించినట్లు తెలిపారు.రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం అందించడంలో ఈ యంత్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అలాగే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని,ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజలు కూడా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

## పాఠశాలలను కుదించాలనే ఆలోచనవిరమించుకోవాలి

**-యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్**

**టిమీడియా, జూన్ 8,కురవి:**మూసివేసిన పాఠశాలలను తెరిపిస్తామని చెప్పిన ముఖ్యమంంత్రి రేవంత్ రెడ్డి నేడు పాఠశాలల సంఖ్యను కుదిస్తామనడం సమంజసం కాదని, వెంటనే ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు.టిఎస్ యూటీఎఫ్ కురవి మండల సభ్యత నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ పాల్గొని పలు పాఠశాలలు సందర్శించి మాట్లాడుతూ... మే 2 న రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసి కి ఇచ్చిన హామీ మేరకు జూన్ నెలాఖరు వరకు పీఆర్సి, పెండింగ్ డిఏ లు ప్రకటిస్తామని , పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని చెప్పి ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రి హామీలన్నీ తక్షణమే అమలుచేయాలని లేనియెడల భవిష్యత్ పోరాట కార్యక్రమాన్ని ప్రకటిస్తామని అన్నారు. సీపీ ఎస్ రద్దు చేయాలనీ , 317 జీవో బాధితులకు న్యాయం చేయాలనీ, ఎంఈవో, డిప్యూటీ ఈవో పోస్టుల ను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలన్నారు. మోడల్ స్కూల్, కేజీబీవీ, యూఆర్ఎస్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, సమగ్ర శిక్ష సిబ్బందికి మినిమం బేసిక్ పే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి మంజుల, ఎం ప్రవీణ్ కుమార్, బాలరాజు, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

**ప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి సాధిస్తాం**

**అధికారులతో ఆశీర్వాద సభ ఏర్పాట్లపై వైరా ఎమ్మెల్యే సమీక్ష**

**టీ మీడియా,జూలై08,సింగరేణి(కారేపల్లి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల ఆశీర్వాదం లభించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కోరారు.కారేపల్లి మండలం అప్పాయిగూడెంలో బుధవారం ఈ నెల 10న చింతకాని మండలం జగన్నాథపురంలో నిర్వహించనున్న 'ఆశీర్వాద సభ' ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం,సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరువ కావడానికి ప్రజలతో పాటు అధికారుల సహకారం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.జగన్నాథపురంలో నిర్వహించే ఆశీర్వాద సభను అన్ని హంగులతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,వ్యవసాయంలో కొత్త విధానాలు,ఉపాధి అవకాశాలు,మహిళా సాధికారతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు.నిపుణులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవసరమైన సూచనలు,సలహాలు అందించనున్నట్లు వివరించారు.రైతులకు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందిస్తూ వ్యవసాయానికి అండగా నిలుస్తున్నామని,మద్దతు ధర,బోనస్,అవసరమైన వ్యవసాయ వనరులు అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే ఆశీర్వాద బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలను పెద్దఎత్తున తరలించే బాధ్యతను ప్రతి



ఒక్కరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,కారేపల్లి సహకార సంఘం చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,ఎంపీడీవో బీ.పద్మ,తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు,ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్,ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోటకూరి రాంబాబు,తలారి చంద్రప్రకాశ్,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

**వైఎస్సార్ సేవలను స్మరించుకున్న కాంగ్రెస్ నాయకులు**

**టీ మీడియా,జూలై08,సింగరేణి(కారేపల్లి):**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను కారేపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు ఆధ్వర్యంలో సినిమా హాల్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.అలాగే కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు ఆధ్వర్యంలో కూడా వైఎస్సార్ జయంతిని ఘనంగా జరిపి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని అన్నారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్,విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్,ఇందిరమ్మ ఇళ్లు,రూ.1కే రేషన్ బియ్యం వంటి పథకాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైఎస్సార్ అమలు చేసిన విధానాలు నేటికీ ( ఎ ౕ జ ల క ౕ ) న్ప్రా ర్తి దాయకమని,ఆయన అడుగుజాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల,జిల్లా కార్యదర్శి బానోత్ రామ్మూర్తి నాయక్,జిల్లా నాయకులు తలారి చంద్రప్రకాశ్,సురేందర్ మనియార్,మల్లెల నాగేశ్వరరావు,గుగులోత్ భీముడు నాయక్,సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,సర్పంచ్‌లు



మేదరి వీరప్రతాప్ (టోనీ),బానోత్ హీరాలాల్,వాంకుడోత్ హనుమంతరావు,మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, హనీఫ్, నాయకులు బొల్లా రమేష్, తాజుద్దీన్, బానోత్ రూప్లా నాయక్,నాగులు, చాగంటి వెంకటేశ్వర్లు, ఈర్య, షఫీ,చాంద్ పాషా, వినోద్, దేవుసింగ్, యాకుబ్ అలీ, షేరు, వాంకుడోత్ గాంధీ, తొగరు శ్రీను, అజ్మీర రవి తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల మందితో రైతు

సమీక్షలు నిర్వహిస్తున్నారు.

**ప్రశ్న: సభను మధిర నియోజకవర్గంలోనే నిర్వహించడానికి కారణం ఏమిటి?**

జవాబు: మధిర నియోజకవర్గం వ్యవసాయాధారిత ప్రాంతం. ఇక్కడ చిన్న రైతుల నుంచి పెద్ద రైతుల వరకు అధిక సంఖ్యలో ఉన్నారు. వ్యవసాయాన్ని ఆధారంగా చేసుకుని అభివృద్ధి చెందిన కుటుంబాలు కూడా ఉన్నాయి. ఈ అంశాలతో పాటు అధికారుల సూచనలు, స్థానికుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఈ ప్రాంతాన్ని ఎంపిక చేశాం.

**ప్రశ్న: ఇది అధికారిక ప్రభుత్వ సభా? లేక కాంగ్రెస్ పార్టీ సభా?**

జవాబు: కాంగ్రెస్ ప్రస్తుతం అధికారంలో ఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ నాయకుడు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఈ కార్యక్రమం జరుగుతోంది. అందువల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఈ సభ విజయవంతం కావడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

అయితే రైతు ఆశీర్వాద సభ రాజకీయాలకు అతీతమైనది. సభకు వచ్చే వారందరూ కాంగ్రెస్ కార్యకర్తలే కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిదారులు, లబ్ధి పొందాల్సిన వారు, అర్హులైన ప్రజలు కూడా హాజరవుతున్నారు. గతంలో ప్రజలతో సంబంధాలు లేకుండా పాలన చేసిన కొందరికి ఈ కార్యక్రమం రాజకీయ సభలా కనిపించడం వారి అభిప్రాయం మాత్రమే.

**ప్రశ్న: ప్రజలకు మీ సందేశం?**

జవాబు: రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలి. ప్రతి ఒక్కరూ ఈ రైతు ఆశీర్వాద సభకు తరలిరావాలి. సభకు వచ్చే ప్రజల కోసం ఉచిత రవాణా సహా అన్ని రకాల సౌకర్యాలను అధికార యంత్రాంగం కల్పిస్తోంది. కాంగ్రెస్ శ్రేణులు ప్రతి ఒక్కరికీ అండగా ఉంటారు. అన్ని ప్రాంతాల నుంచి జూలై 10న జగన్నాథపురానికి పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరుతున్నాను.

## లారీ ని డీకొట్టిన స్కూల్ బస్సు

కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్ ప్రమాదం విషం తెలిసిన తల్లిదండ్రులు ప్రజలు భారీగా సంఘటన స్థలానికి చేరుకున్నారు.365ఏ జాతీయ రహదారిపై ప్రమాద స్థలం వద్ద ట్రాఫిక్ ఏర్పడకుండా కురవి ఎస్సై సతీష్, సీరోల్ ఎస్సై సంతోష్ లు తమ సిబ్బందితో చర్యలు చేపట్టారు.అటుగా వెళుతున్న డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ . విద్యార్థులకు మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకుంటామని బాధిత తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. కొరవి సీరోల్ ఎస్ఐలను ఎమ్మెల్యే ప్రమాదం వివరాలు అడిగి తెలుసుకున్నారు.డ్రైవర్ అతివేగం? ఫిట్నెస్ లేని బస్సు వల్ల ప్రమాదం జరిగిందా అధికారుల విచారణలో తెలియాల్సి ఉంది.